

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 11 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 12, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## ఓటు హక్కు మురిపెం..

# ఒక్క రోజేనా






ఎన్నికలు అయిపోయాక ఓట్లేసిన ప్రజలు గుర్తొస్తారా

గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బడే గమ్మత్తు

ప్రజలను గాబర పెడుతున్న గ్రామస్థాయి రాజకీయాలు

ఓట్లేసే ఆనందంలో సరైన నాయకున్ని ఎన్నుకోవడం మర్చిపోకండి

ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలు

గ్రామస్థాయి రాజకీయాలు అంటేనే కాస్తంత గాబరపాటున కల్పిస్తాయి

లక్షలు పలుకుతున్న సర్పంచ్ పదవులు

స్థాయికి మించి పైసలు కుమ్మరిస్తున్న సర్పంచ్ అభ్యర్థులు

ప్రశాంతంగా ముగిసిన మొదటి దఫా సర్పంచ్ ఎన్నికలు

శాంతి భద్రతల రక్షణలో సక్సెస్ సాధించిన రాష్ట్ర పోలీస్ బాస్ : డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో గెలుపోవటములను సర్పంచుల పోరులో పాల్గొన్న అభ్యర్థులు సహజంగా తీసుకోవాలని డాక్టర్ బరిగెల శివ పూజించారు.గెలిచిన అభ్యర్థులు గాబరపడకుండా ఓడిన అభ్యర్థులు మనోవేదన గురి కాకుండా ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. గెలిచిన అభ్యర్థులు గ్రామాల అభివృద్ధిపై మనసు కేంద్రీకృతం చేయాలని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల్ని మోసం చేయొద్దని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల రాజకీయ పోరులో బీసీ రిజర్వేషన్ల హక్కుల నష్టం స్పష్టంగా కనిపిస్తుందని మనోవేదన చెందారు.ఐదు సంవత్సరాలకు ఒక్కసారిగా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు వేసే ప్రజలు ఒక్కరోజు మురిపెంతో సంతోష పెట్టుకోవాల్సిందేనానంటూ తెలిపారు.ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను బలపరచడం కోసం ఎన్నికల ఓట్ల ప్రక్రియ మొదలైనది మొదలుకొని బారులు తీరుతూ ఓట్లు వేయడం కోసం ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.రాజకీయ పదవుల కోసం పరుగో పరుగంటూ పరుగులు తీసిన సర్పంచ్ అభ్యర్థుల కష్టంచక్కని పోటీ ప్రదర్శనను గుర్తు చేసిందన్నారు.ఎన్నికలు ముందే చాలా చోట్ల పలు గ్రామాలు స్వచ్ఛందంగా ఏకగ్రీవాన్ని ప్రకటించుకొని గ్రామ అభివృద్ధిని ముందే నిర్ధారించుకున్నాయన్నారు.ప్రతి అభ్యర్థి వాళ్ళ వాళ్ళ గెలుపు కోసం శక్తి యుక్తుల్ని ఒడ్డుతున్నారని దానిని ప్రజలు క్షుణ్ణంగా గమనించారన్నారు.పైసా ఓట్ల రాజకీయాలు గ్రామస్థాయి వనరులను దోచేస్తాయని గమనించిన ప్రజలు చాలా చోట్ల డబ్బులు తీసుకొని ఓట్లు వేయడానికి నిరాకరించారన్నారు.దానివల్ల ఎక్కడ చూసిన సర్పంచ్ అభ్యర్థుల మధ్య

- మిగతా 2లో..

## ఆర్టీఐ చట్ట నిర్లక్ష్యం అసలు మంచిదికాదు

సమాచార హక్కు చట్టాన్ని గొప్యంగా ఉంచితే కఠిన చర్యలకు పాత్రులవుతారు

ఆర్టీఐ చట్టం లేకపోతే ప్రజలు ప్రాణాలు తీసుకునేవాళ్ళు

సమాచార హక్కు చట్టం అధికారులపై హైకోర్టు సీరియస్

ఆర్టీఐ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు నోటీసులు

6

## ఇండిగో.. సంక్షోభం

సీఈఓకు మరోసారి డీజీసీఏ సమన్లు

ఇండిగో కార్యకలాపాలపై 8 మంది సభ్యులతో ప్రత్యేక నిఘా బృందం

ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పిన ఇండిగో ఛైర్మన్

సమస్య మూలాలను కనుగొనేందుకు బయటి నిపుణుల సహాయం

ప్రస్తుతం రోజుకు 1,950కి పైగా విమానాలు నడుపుతున్నామని వెల్లడి

2



## ముగిసిన తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

మధ్యాహ్నం 1 గంటతో ముగిసిన ఓటింగ్ ప్రక్రియ

మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

రాత్రికే ఫలితాలు వెల్లడించి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ

2

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వస్తున్న రాష్ట్రపతి ముర్ము, సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

డిసెంబర్ 17 నుంచి 21 వరకు సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

పాములు, కోతుల బెడద లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం

2

## తిరుమలయాపల్లిలో బరిగెల బ్రదర్స్ హవా

బరిగెల సోదరులను భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలు


విశ్వాసంతో నిలబడ్డారు అత్యంత విశ్వాసంతో గెలుపొందారు

సర్పంచ్ గా వార్డు మెంబర్గా గెలుపొందిన బరిగెల సోదరులు

**రాయపర్తి జై భీమ్ న్యూస్:-**

తిరుమలయాపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఘన విజయం సర్పంచ్గా బరిగెల బాబు 114 ఓట్ల మెజారిటీతో విజయం 6వ వార్డులో బరిగెల కుమారస్వామికి 113 ఓట్ల భారీ మెజారిటీ రాయపర్తి మండలంలోని తిరుమలయాపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ఘనంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తమ శక్తి, ప్రజాదరణను మరోసారి నిరూపించింది. బీఆర్ఎస్ అభ్యర్థి బరిగెల బాబు తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వశపాక ఎల్లయ్యపై 114 ఓట్ల భారీ మెజారిటీతో సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. అత్యంత కీలకమైన 6వ వార్డ్‌లో కూడా విజయం కాంగ్రెస్ పక్షానే నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన బరిగెల కుమారస్వామి 113 ఓట్ల అద్భుత మెజారిటీతో వార్డ్ మెంబర్‌గా ఎన్నికై గ్రామ రాజకీయాల్లో కొత్త శక్తిగా వెలుగొందారు. ఈ చారిత్రక విజయం నేపథ్యంలో గ్రామ ప్రజలు సర్పంచ్ బరిగెల బాబు, వార్డ్ మెంబర్ బరిగెల కుమారస్వామి గారికి భారీగా పలకరింపులు అందజేస్తూ ఉత్సాహంగా విజయోత్సవాలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కొత్త నేతలు ముందుకు సాగుతారన్న ఆశతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఓటు హక్కు "మురిపెం" ఒక్క రోజేనా

- మిగతా 2లో..

హెూరాహెూరి పోటీ తప్పలేదన్నారు.కాయకష్టం చేసుకుంటున్నా ప్రజల బ్రతుకులు ఈసారైనా బాగుపడేనా అంటూ ప్రజలు మనోవేదన పడుతుండడాన్ని అన్ని గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు తప్పకుండా గమనించాలని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు పూర్తి కావడంతో శాంతి భద్రతల విషయంలో రాష్ట్ర పోలీస్ బాస్ శివధర్ రెడ్డి ఐపీఎస్ సక్సెస్ సాధించారని అభినందనలు కురిపించారు. శాంతియుతమైన వాతావరణాన్ని నెలకొల్పడంలో పోలీస్ అధికారులు రాత్రింబగళ్లు కష్టపడిన విధానం గ్రామస్థాయి ప్రజల్ని అబ్బురపరిచిందన్నారు.ప్రజల రక్షణ కోసం పనిచేయడంలో పోలీసులు మెరుగ్గా పని చేశారని దానివల్లనే శాంతియుతమైన వాతావరణంలో మొదటి దఫా సర్పంచ్ ఎన్నికలు పూర్తి గావించబడ్డాయని తెలిపారు.చాలాకాలం తర్వాత గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజల లోపల విభిన్న మార్పులు సంభవించబోతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.గ్రామస్థాయి ఎన్నికలు అనేసరికి సోషల్ మీడియా క్రియాశీలక పాత్ర పోషించి ఎన్నికలు జరుగు విధానాన్ని ఎక్కువ శాతం ప్రచారంలోనికి తీసుకురావడంతో ప్రజలకు ఓటు వేసే మార్గం సునాయసమైందన్నారు.చాలాచోట్ల డబ్బులకు ఆశపడకుండా స్వచ్ఛందంగా ఓట్లు వేయడానికి ప్రజలు అంగీకరించడం శుభ పరిణామం అన్నారు.ఓటమిపాలైన అభ్యర్థులు మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి పిరికితనమైన పనులను ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదన్నారు. ఓడిపోయినంత మాత్రాన ప్రజల్లో విశ్వాసం లేదనేది ఎట్టి పరిస్థితుల్లో బెరీజు వేసుకోవద్దన్నారు.గెలిచిన నాయకుల కన్నా ఓడిపోయిన నాయకులకే ప్రజల్లో ఎక్కువ ఆదరణ ఉంటుందని మరొక్కసారి గుర్తు చేశారు.గ్రామంలో నెలకొల్పబడుతున్న సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందిస్తూ ప్రజల పక్షాన నిలబడాల్సింది ఓటమిపాలైన నాయకులేనని తద్వారా గ్రామాల్లో గెలుపొందిన నాయకుల కన్నా ఓటమి పాలైన నాయకులకే ప్రజాసేవలో బాధ్యత ఎక్కువగా ఉంటుందని గుర్తు చేశారు.ఎంతో కష్టపడి నాయకులను గెలిపించుకున్న ప్రజలను మదిలో పెట్టుకుని సేవ చేయాలని గుర్తుకు చేశారు.ప్రస్తుతం జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు లేనంత హుందాగా హుషారుగా నిర్వహించబడినయాని అభినందించారు.పోటీలలో ఎక్కడ పెద్దగా ప్రభావం చూపని జాతీయస్థాయి ప్రధాన పార్టీలు గ్రామస్థాయి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారన్నారు.ప్రతి గ్రామంలో అంతట స్వల్ప ఆదిత్య ఓట్లతోనే గెలుపోటములు జరిగాయన్నారు.గెలిచిన నాయకులు పదవుల మోజులో పడి ప్రజలను మర్చిపోకండి అంటూ హెచ్చరించారు.మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవమైన గ్రామాలతో పాటు ఎన్నుకోబడిన సర్పంచ్ అభ్యర్థుల జాబితాలను పరిశీలిస్తుండగా అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉన్నట్లుగా గెలుపొందిన అభ్యర్థుల లెక్కల ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు.ప్రస్తుతం ప్రజా సేవకు నోచుకోకుండా నిశ్చల స్థితిలో ఉన్న గ్రామస్థాయి అభివృద్ధిలను ఒక్కసారిగా బలోపేతం చేయాల్సిన బాధ్యత సర్పంచ్ లేనని జ్ఞాపకం చేశారు.అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం గ్రామస్థాయి నుండి సర్పంచ్ అభ్యర్థులు పునాదులు వేయాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి పాలనలను చూసి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబడే విధంగా రాజకీయ నిజాయితీ కదం తొక్కాలని జ్ఞాపకం చేశారు.సాదరణ ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలను మర్చిపోతే దానికన్నా పాపం మరొకటి ఉండదని గుర్తుంచుకోవాలన్నారు.ప్రజల విశ్వాసమే సర్పంచుల విశ్వాసంగా ప్రజల అభివృద్ధి సర్పంచుల అభివృద్ధిగా ప్రజల మెరుగుబాటు తనమే సర్పంచుల మెరుగుబాటుతనంగా పనులు చేస్తూ గ్రామాలలో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే సేవలు చేసి ప్రజల మన్ననలను పొందుకొండంటూ సూచించారు.

# ఇండిగో సంక్షోభం

**సీఈఓకు మరోసారి డీజీసీఏ సమన్లు**
**ఇండిగో కార్యకలాపాలపై 8 మంది సభ్యులతో ప్రత్యేక నిఘా బృందం**
**ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పిన ఇండిగో చైర్మన్**
**సమస్య మూలాలను కనుగొనేందుకు బయటి నిపుణుల సహాయం**
**ప్రస్తుతం రోజుకు 1,950కి పైగా విమానాలు నడుపుతున్నామని వెల్లడి**




**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

దేశీయ విమానయాన రంగంలో తీవ్ర గందరగోళానికి కారణమైన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. వేలాది విమానాల రద్దు, ఆలస్యంపై వివరణ ఇచ్చేందుకు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మరోసారి తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పటికే ఈ వారం ఒకసారి డీజీసీఏ అధికారుల ముందు హాజరైన ఎల్బర్స్‌ను, ఈసారి నలుగురు సభ్యుల బృందం విచారించనుంది. అసలు సమస్య ఎక్కడ తలెత్తిందో తెలుసుకునేందుకు డీజీసీఏ ఇప్పటికే ఎనిమిది మంది సభ్యులతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలోని ఇద్దరు అధికారులు ఇండిగో కార్పొరేట్ కార్యాలయంలోనే ఉండి రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. మరోవైపు, ఈ సంక్షోభంపై ఇండిగో చైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందిస్తూ ప్రయాణికులకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. డిసెంబర్ 3 నుంచి 5 మధ్య జరిగిన అంతరాయాల వల్ల వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ముఖ్యమైన వ్యక్తిగత కార్యక్రమాలు, వ్యాపార సమావేశాలు, వైద్య అపాయింట్‌మెంట్‌లు కోల్పోయారని అంగీకరించారు. "జరిగిన దానికి మేము నిజంగా చింతిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి భారీ వైఫల్యాలు పునరావృతం కాకుండా చూసేందుకు బయటి సాంకేతిక నిపుణుల సహాయం తీసుకోనున్నట్లు మెహతా హామీ ఇచ్చారు. సమస్య మూల కారణాలను కనుగొనేందుకు ఈ నిపుణుల బృందం యాజమాన్యంతో కలిసి పనిచేస్తుందని వివరించారు. ప్రస్తుతం కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని, గురువారం 1,950కి పైగా విమానాలను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇండిగో తెలిపింది.

# తెలంగాణలో అఖండ టిక్కెట్ ధరల పెంపు

**ఉత్వర్వులను తిరస్కరించిన హైకోర్టు**

**హైదరాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్) :**

నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2: తాండవం' మూవీ రిలీజ్ డేట్ ఏ మూహూర్తంలో ప్రకటించారో కానీ.. వరుసగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఈ మూవీకి హై కోర్టు మరో షాక్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో మూవీ రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీమియం షోకు ధరల పెంపుపై ప్రభుత్వ జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. అంతే కాదు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు, సినీ నిర్మాణ సంస్థకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నేటికి వాయిదా వేసింది. ఇటీవల రేవంత్ సర్కార్ స్పెషల్ షోతో పాటు టికెట్లు ధరలు పెంచుతూ జారీ చేసిన జీవోను కోర్టు రద్దు చేసింది. అఖండ -2 మూవీకి డిసెంబర్ 12 నుంచి 14 వ తేదీ వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చునని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులు ప్రకారం సింగిల్ స్క్రీన్ థియేటర్లో టికెట్ పై రూ.50, మల్టీప్లెక్స్‌లో రూ.100 అదనంగా వసూలు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది. అలాగే డిసెంబర్ 11వ తేదీన ప్రీమియర్ షో టికెట్ ధరను రూ. 600గా నిర్ణయించేందుకు సర్కార్ అంగీకరించింది. కాకపోతే టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చే లాభాల్లో 20 శాతాన్ని సినీ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాల్సిందిగా మూవీ మేకర్స్‌కి షరతు విధించింది. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలంటూ హైకోర్టును అడ్వకేట్ ఆశ్రయించడం.. ఈ పిటిషన్‌పై విచారణ జరగడం ఆసక్తిగా మారింది. వాస్తవానికి ఈ మూవీ డిసెంబర్ 5వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. అయితే.. ఈ మూవీపై స్టే విధిస్తూ తీర్పు ఇచ్చింది చెన్నై హై కోర్టు. ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ తమకు 14 రీల్స్ సంస్థ నుంచి నగదు రావాల్సి ఉందని.. అది క్లీయర్ అయ్యే వరకు ఈ చిత్రం విడుదలను అడ్డుకుంటామని పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సుధీర్ఘ విచారణ తర్వాత ఈరోస్ మూవీ రిలీజ్‌కు అనుమతి ఇచ్చింది. మొత్తానికి ఈ చిత్రం రేపు.. అంటే శుక్రవారం భారీ అంచనాలతో విడుదల కానుంది. దీంతో మూవీ మేకర్స్‌కు మరో ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది.

# ఆర్టీఐ కింద సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం

**ఇదద్దరు ఐఎఎస్‌లకు నోటీసులు**

**హైదరాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఆర్టీఐ చట్టం కింద సమాచారం ఇవ్వలేదంటూ దాఖలైన పిటిషన్‌పై ఇద్దరు ఐఏఎస్‌లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నా ఆర్టీఐ చట్టం కింద సమాచారం అందజేయలేదని మాజీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ కె.ఇలంబర్తి, ప్రస్తుత జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్లకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఆర్టీఐ చట్టం ప్రకారం పిటిషనర్ అడిగిన సమాచారం ఇవ్వకపోవడంతో గతంలో సికింద్రాబాద్‌లోని రాంగోపాల్‌పేటకు చెందిన వడ్డం శ్యామ్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం వెంటనే అడిగిన సమాచారం ఇవ్వాలని నవంబర్ 24న ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని శ్యామ్ మరోసారి కోర్ట్‌ను ఆశ్రయించారు. గురువారం విచారణ జరిపిన ధర్మాసనం.. ఐఏఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కింద చర్యలు ఎందుకు తీసుకోవద్దో తెలపాలని ఐఏఎస్ అధికారులపై మండిపడింది. కోర్టు ఆదేశాలు ఎందుకు పాటించలేదో వివరిస్తూ జనవరి 26న కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా కోర్ట్ ఉత్తర్వులు పాటించకపోతే జరిమానా విధిస్తామని ఇద్దరు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ధర్మాసనం హెచ్చరికలు జారీ చేసింది.

# శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వస్తున్న రాష్ట్రపతి ముర్ము, సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**డిసెంబర్ 17 నుంచి 21 వరకు సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస**
**రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**
**పాములు, కోతుల బెడద లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లో ఐదు రోజుల పర్యటనకు రానున్నారు. తన వార్షిక శీతాకాల విడిదిలో భాగంగా డిసెంబర్ 17 నుంచి 21 వరకు సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్టమైన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ టెండర్లు, ప్రత్యేక వైద్య బృందాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖల సమన్వయంతో రోడ్లకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని సిద్ధంగా ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. కోతుల బెడదను, తేనెటీగల సమస్యను నివారించేందుకు జీహెచ్‌ఎంసీ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు వికాస్ రాజ్, సీవీ ఆనంద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఏటా శీతాకాలంలో రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేసి, ఇక్కడి నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది.

# తొలి విడతలో 84.28 పోలింగ్ నమోదు

**యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్**
**మూడుచోట్ల లాటరీలో సర్పంచ్ల ఎన్నిక**

**హైదరాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్రి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరంపల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్క చెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్థి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.

# ముగిసిన తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

**మధ్యాహ్నం 1 గంటతో ముగిసిన ఓటింగ్ ప్రక్రియ**
**మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం**
**రాత్రికే ఫలితాలు వెల్లడించి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నేటి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. అయితే, పలుచోట్ల 1 గంట సమయానికే క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. పోలింగ్ ముగియడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. రాత్రికి ఫలితాలు వెల్లడించి, ఉప సర్పంచ్‌ల ఎన్నిక కూడా పూర్తి చేయనున్నారు. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ చాలావరకు శాంతియుతంగా జరిగిందని అధికారులు తెలిపారు. కలెక్టర్లు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పోలింగ్ ప్రక్రియను సమీక్షించారు. మొదటి విడతలో భాగంగా మొత్తం 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, వాటిలో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,834 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా, 12,960 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మూడు విడతల్లో జరగనున్న ఈ ఎన్నికల కోసం మొత్తం 93,905 మంది సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. వీరితో పాటు 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లు విధుల్లో పాల్గొన్నారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించినట్లు అధికారులు తెలిపారు.

# తల్లికోసం విదేశం నుంచి తనయుడు రాక

**జగిత్యాల,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

తల్లిని గెలిపించేందుకు ఓ కుమారుడు ఆస్ట్రేలియా నుంచి వచ్చి మరీ ఓటు వేశాడు. కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామంలో చీటి స్వరూప బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె కుమారుడు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిని సర్పంచిగా గెలిపించేందుకు ఈ నెల 4 న ఆస్ట్రేలియా నుంచి వచ్చి ప్రచారం చేపట్టి ఈరోజు ఓటు వేశారు. దీంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. తల్లి కోసం వచ్చినందుకు అతడిని స్నేహితులు అభినందించారు.

# నితిన్ గడ్కరీతో కామారెడ్డి ఎమ్మెల్యే భేటీ

**కామారెడ్డి పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం వినతి**

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

కామారెడ్డిలో అభివృద్ధి పనులు లక్ష్యంగా ఢిల్లీ వెళ్లిన స్థానిక బిజెపిఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. బుధవారం అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన ఎమ్మెల్యే గురువారం నితిన్ గడ్కరీని కలిశారు. కామారెడ్డి పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నియోజకవర్గంలోని రహదారుల విస్తరణకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి దిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రానికి నలువైపులా 54 కిలో మీటర్ల మేర పొడవైన రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. లింగాపూర్ స్టేజీ నుంచి వైద్య కళాశాల, మైనార్టీ గురుకుల కళాశాల మీదుగా జాతీయ రహదారి వరకు నాలుగు వరుసల రోడ్ల విస్తరణకు రూ.40 కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. భిక్కనూరు మండల కేంద్రం నుంచి తిప్పాపూర్, తలమడ్ల మీదుగా రాజంపేట వరకు రెండు వరుసల రోడ్డుకు రూ.18 కోట్లు మంజూరు చేయాలన్నారు. కామారెడ్డి పట్టణంలో పాత బస్టాండు నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ నిమిత్తం రూ.8 కోట్ల నిధులు అవసరమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పాల్వంచమర్రి నుంచి మాందాపూర్ మీదుగా భిక్కనూరు వరకు రెండు వరుసల రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు విడుదల చేయాలని కోరారు.

# మడిపల్లి అభివృద్ధే లక్ష్యం




**సర్పంచ్ అభ్యర్థి ముద్రవేణ రాజు యాదవ్ హామీ**
**మడిపల్లిలో బీజేపీ ప్రచారం జోరందుకుంది**
**అభ్యర్థులకు భారీ మద్దతు**

**హసన్‌పర్తి, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల వేళ మడిపల్లి గ్రామం గురువారం రోజు రాజకీయ రద్దీతో కిక్కిరిసింది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై విశేష ఉత్సాహం కనబరిచారు. సర్పంచ్ అభ్యర్థి ముద్రవేణ రాజు యాదవ్‌తో పాటు వార్డ్ మెంబర్ అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెలిపించాలని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ గ్రామ ప్రజలను కోరారు. బీజేపీ ప్రభుత్వాలు గ్రామాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయని రవికుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, ఆరోగ్య సదుపాయాలు, వీధి లైటింగ్ వంటి ప్రాథమిక సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వంలోని లోపాలు, అభివృద్ధి లేమితో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. గ్రామ ప్రజలలో విస్తృత మద్దతు పొందుతున్న ముద్రవేణ రాజు యాదవ్ ప్రజలతో కలసి పనిచేసే వ్యక్తి అని, గ్రామ సమస్యలను నేరుగా విని వాటిని పరిష్కరించగల నాయకుడని రవికుమార్ అభిప్రాయపడ్డారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే మడిపల్లిని "మోడల్ విలేజ్"గా మార్చగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ప్రచార కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామ ప్రజల్లో మార్పు కోసం ఉత్సుకత స్పష్టంగా కనిపించింది. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు మారం తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు కడిపికొండ సంతోష్ రెడ్డి, మాజీ 1వ డివిజన్ అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్, గుర్రాల చంద్రమౌళి, మడిపల్లి ఇన్‌చార్జ్ చకిలం రాజేశ్వరరావు, బీజేపీ ప్రధాన కార్యదర్శి చెల్పూరు శంకర్, మండల కార్యదర్శి దాది మధుసూదన్, బొల్లం రంజిత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, మహిళా మోర్చా, యువజన విభాగ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరై ప్రచారానికి ఊపు చేకూర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ముద్రవేణ రాజు యాదవ్ మాట్లాడుతూ, మడిపల్లి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలకు అందాల్సిన హక్కులు, ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతులు గ్రామంలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో మడిపల్లిని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# మండలవారీగా పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం స్వయంగా పర్యవేక్షించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సజావుగా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించగా, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో జరుగుతున్న ఓటింగ్‌ను ముందుగా సమీక్షించారు. ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, పోలింగ్ సిబ్బంది పనితీరు, భద్రతా ఏర్పాట్లు, ఓటర్ల హాజరుపై సమగ్రంగా సమాచారం తెచ్చుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, పోలింగ్ శాతం, సిబ్బంది విన్యాసాలు, ఓటర్ల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కమలాపూర్ మండలం శంభునిపల్లి ప్రాథమిక పాఠశాల, ఉప్పల్ ప్రభుత్వ బాలురు%-%బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఓటర్లతో మాట్లాడి స్లిప్ మరియు గుర్తింపు కార్డులు తెచ్చుకున్నారా అని అడిగి తెలుసుకోవడంతో పాటు పోలింగ్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారుల వద్ద నుంచి తెలుసుకున్నారు. పోలింగ్ అనంతరం జరిగే ఓట్ల లెక్కింపుకు సంబంధించి ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ సౌకర్యాలను కూడా సమీక్షించి, లెక్కింపును వేగంగా పూర్తిచేయాలని, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతతో కూడిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మూడు మండలాల్లో ఓటర్లు చురుగ్గా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారని పేర్కొన్న కలెక్టర్ స్నేహ శబరీష్, మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ మరియు కౌంటింగ్ రెండింటి కోసం సమగ్ర ప్రణాళికతో అధికారులు పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్, తహసిల్దార్ ప్రసాద్ రావు, భీమదేవరపల్లి ఎంపీడీఓ వీరేశం, తహసిల్దార్ రాజేష్, కమలాపూర్ ఎంపీడీఓ గుండె బాబు, తహసిల్దార్ సురేష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి తదితర అధికారులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

# బైరాన్‌పల్లి, సిద్ధాపూర్ అభివృద్ధికి భారీ హామీలు

**కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారంలో**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్‌పర్తి, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని బైరాన్‌పల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులు కల్లెబోయిన కుమారస్వామి, మంద రాజు గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు మహిళామణులు సంప్రదాయ కోలాటాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అభ్యర్థులతో కలిసి ఇంటింటి తిరుగుతూ ప్రజలను కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యున్నత లక్ష్యంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదల ఆహార భద్రతను నిర్ధారించటం, గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు నిలిచిపోయిన సందర్భంలో ప్రస్తుత ప్రభుత్వం అర్హులందరికీ మళ్లీ రేషన్ కార్డులు మంజూరు చేయటం వంటి నిర్ణయాలు తెలంగాణలో పెద్ద ఉపశమనం కలిగించాయని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని వివరించారు. బైరాన్‌పల్లి అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థి కల్లెబోయిన కుమారస్వామితో పాటు వార్డు సభ్యులు జట్టి యుగేందర్, మౌతం శివ, జట్టి ప్రవల్లిక మురళి, కల్లెబోయిన రాధిక అశోక్, ఆలేటి అర్చన సురేష్, తాళ్ల రాజు, సంగీనబోయిన రమేష్, ఆకుల రాజులను గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామంలో మహిళా సంఘ భవనం, రైతుల పొలాలకు రహదారులు, పోచమ్మ దేవాలయం అభివృద్ధి, అంబేద్కర్ విగ్రహం, జిమ్ సెంటర్ వంటి పలు అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా రూ.30 లక్షలు కేటాయించినట్టు, గ్రామానికి 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, కుమారస్వామి గెలిస్తే మరిన్ని 30 ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. ప్రజా పథకాలు ు రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు, కొత్త పెన్షన్లు, త్వరలో మహిళలకు ఇవ్వనున్న రూ.2500 ు వంటి ప్రయోజనాలను గుర్తుచేస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సిద్ధాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మంద రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే నాగరాజు, ఆయన కష్టపడే, పేదల సమస్యలు అర్థం చేసుకునే నాయకుడని ప్రశంసించారు. సిద్ధాపూర్లో ఇప్పటికే 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాజు విజయం సాధిస్తే అదనంగా 30 ఇండ్లను ఆమోదిస్తామని వెల్లడించారు. మహిళల ఆర్థిక సబలీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లు, బస్సులు, వడ్డీలేని రుణాలు అందుబాటులోకి తీసుకువస్తోందని వివరించారు. తదుపరి అర్వపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అంబాల ప్రభాకర్‌ను ఎమ్మెల్యే



నాగరాజు శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామ ప్రజల ఏకగ్రీవ తీర్పును ఆయన అభినందిస్తూ, వార్డు సభ్యులు కూడా మెజారిటీతో ఎన్నికైతే గ్రామ సమస్యలన్నిటినీ పరిష్కరించడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ చీరలు, కొత్త పెన్షన్లు, మహిళలకు త్వరలో ఇవ్వనున్న రూ.2500, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా యువజన నాయకులు కేఆర్ దిలీప్ రాజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జిలు పుట్ట తిరుపతి, బిగుళ్ల సురేష్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, జోరుక పూల, హరీష్ రెడ్డి, పొన్నాల రఘు, రామంచ ఐలయ్య, ఎలెక్షన్ ఇంచార్జి బిగిలి సంపత్, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండో విడత పోలింగ్ నేపథ్యంలో ప్రచార నిషేధం అమల్లోకి

**కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని కఠినంగా అమలు చేస్తూ మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాల్లో ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రకటించారు. ఈ నెల 14న జరగనున్న పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసేంత వరకు 44 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని, ఈ సమయంలో ఎవరూ బహిరంగ ప్రచారం చేయరాదని, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అప్రకటిత చర్యలు చోటుచేసుకోకుండా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసిసి బృందాలతో పాటు పోలీసు శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నియమావళి అమలులో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, సైలెన్స్ పీరియడ్ ప్రారంభమయ్యే డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుండి పై మూడు మండలాల్లోని అన్ని మద్యం షాపులు, బార్లు, కల్లు దుకాణాలను పోలింగ్ పూర్తయ్యే వరకు మూసివేయాలని ఆదేశించారు.

## రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత పోలింగ్

**ఎటువంటి అంతరాయం లేకుండా ముగింపు**

**హైద్రాబాద్, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం శాంతియుతంగా పూర్తైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. 1 గంటకు ముందు క్యూ లైన్‌లో నిలిచిన ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించామని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 3,834 సర్పంచ్, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగగా, 37,562 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నికలు చేపడతారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ, మొత్తం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని అధికారులు పేర్కొన్నారు.

## వరంగల్ కమిషనరేట్‌లో పోలింగ్ కేంద్రాల పరిశీలనుక్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్



**వరంగల్, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని పరిశీలించారు. గురువారం ఉదయం నుంచి కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన వరుసగా సందర్శించారు. సీపీ నమిలికొండ, జాఫర్‌ఘడ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ గ్రామాల్లోని కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ, పోలీసుల మోహరింపు, ఓటర్ల రద్దీ, పోలింగ్ పద్ధతి తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేంద్రంలో పోలింగ్ పూర్తిగా సజావుగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా జరగాలనే ఉద్దేశంతో అధికారులు తీసుకున్న ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన సీపీ, ఎన్నికల నియమావళి పాటనలో ఏ చిన్న లోపం ఉండకూడదని సూచించారు. ఓటర్లు భయభ్రాంతులు లేకుండా ఓటు వేయగల వాతావరణం ఏర్పరచడం, ప్రజా రవాణా సజావుగా ఉండేలా చూడడం, కేంద్రాల వద్ద అనవసర గుంపులు ఏర్పడనివ్వకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు టీమ్‌లు సిద్ధంగా ఉండాలని స్పష్టంగా ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించాలని ఆయన శాసనాలు జారీ చేశారు. ఈ సందర్శనలో సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు వెంకటేష్, నర్సయ్య, నాగయ్య, అలాగే సంబంధిత ప్రాంతాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొని పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకున్న భద్రతా చర్యలను కమిషనర్‌కు వివరించారు. సమగ్ర పరిశీలన అనంతరం సీపీ, వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, మిగతా సమయంలో కూడా ఇదే శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన సుస్థిర గణతంత్ర దిశగా భారత్

**పింగిళి కళాశాలలో జాతీయ సదస్సు ప్రారంభం**

**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన, సుస్థిరమైన, సమానత్వాన్ని కలిగిన గణతంత్ర రాజ్యంగా ఎదగాలంటే దేశవ్యాప్తంగా లోతైన చర్చలు జరగాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం సూచించారు. హనుమకొండ సుబేదారిలోని పింగిళి కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా రాజ్యాంగ పరిరక్షణకు అవసరమైన సుస్థిర విధానం ఇంకా సంపూర్ణంగా అమలులోకి రాలేదని పేర్కొన్నారు. “2047 కల్లా భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత పటిష్ట గణతంత్ర వ్యవస్థగా నిలబెట్టే శక్తి భారత్‌కు ఉంది” అని ఆచార్య రామచంద్రం అన్నారు. ప్రజాస్వామ్య బలపాటుకు ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని ఆయన సూచించారు. జాతీయ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం రిటైర్డ్ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రస్తుతం రెండు ప్రధాన ధోరణుల్లో విభజన చెందుతున్నాయని తెలిపారు. నియంతృత్వ ఛాయలు పెరుగుతున్న రిపబ్లిక్ వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి సవాల్ విసురుతున్నాయని వ్యాఖ్యానించారు. భారతీయ రాజకీయ వ్యవస్థపై మాట్లాడుతూ “కాలక్రమేణా రాజకీయాలు కుల–మత ప్రాతిపదికపై నడవడం, ఎన్నికల ప్రక్రియలో డబ్బు ప్రాముఖ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు” అని అన్నారు. అభివృద్ధి పేరుతో పేదల భూములు కోల్పోతున్న పరిస్థితులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కూడా ఆయన గుర్తుచేశారు. 2047 నాటికి ఈ పరిస్థితులు మరింత విషమించకుండా ప్రజలే ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల




ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజాస్వామిక విలువలు, మానవ హక్కులను రక్షించే శక్తివంతమైన పునాది అని పేర్కొన్నారు. ఈ విలువలను బలోపేతం చేయడానికి సమష్టి సహకారం అవసరమని తెలిపారు. సెమినార్ డైరెక్టర్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మల్లేశం, డాక్టర్ శ్రీనివాస్‌లు ప్రజాస్వామ్యం మానవ హక్కుల పరిరక్షణకు మూలాధారం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల టైమ్‌టేబుల్ సవరించాలి

**వరంగల్ డీఈఓ కార్యాలయంలో పిడిఎస్యూ వినతి**




**వరంగల్, డిసెంబర్ 11 (జై భీమ్ న్యూస్)**

పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఈరోజు వరంగల్ డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ జ్యోతి గారికి వినతి పత్రాన్ని అందజేసింది. ఇటీవల బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ నెల 8వ తేదీన పదో తరగతి పరీక్షల టైమ్‌టేబుల్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. బోర్డు డైరెక్టర్ వి. పి. శ్రీహరి వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5.27 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించి పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ఒక నెలకు పైగా పరీక్షలు కొనసాగడం, ముఖ్యంగా పరీక్షల మధ్య 3 నుంచి 5 రోజుల వరకూ విరామం అందించడం విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమని పిడిఎస్యూ అభిప్రాయపడుతోంది. వినతి కార్యక్రమంలో మాట్లాడిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పరీక్షల మధ్య ఎక్కువ విరామాలు ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో చదువుపట్ల శ్రద్ధ తగ్గే అవకాశం ఉందని, పరీక్షల పట్ల ఉన్న క్రమశిక్షణ దెబ్బ తినే ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. అంతేకాక, తక్కువ మార్కులు తెచ్చే భయం, ముందున్న పరీక్షల ఒత్తిడి వంటి మానసిక ఒత్తిడులు విద్యార్థుల్లో పెరిగే అవకాశం ఉన్నందున ఈ షెడ్యూల్ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పూర్వపు విధానంలోనే ఒక్కో పరీక్షకు ఒకటి లేదా అత్యధికంగా రెండు రోజులు మాత్రమే విరామం ఇవ్వడం విద్యార్థుల విద్యా మానసికస్థితికి అనుకూలమని, దీన్నిబట్టే పరీక్షల సమయ పట్టికను సవరించి తిరిగి విడుదల చేయాలని పిడిఎస్యూ తరఫున బోర్డును కోరుతున్నామని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలో పిడిఎస్యూ రాష్ట్ర నాయకుడు డి. శ్రీకాంత్, జిల్లా నాయకులు వి. ప్రకాష్, పి. సికెందర్, వి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**మందమర్రి జీఎం రాధాకృష్ణ**



**మందమర్రి, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 23న జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమగ్రమైన ఏర్పాట్లు చేయాలని మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకల్లో సింగరేణి కంపెనీకి చెందిన విభిన్న విభాగాల కార్యకలాపాలను ప్రతిబింబించే ప్రదర్శన స్టాల్స్, సందర్శకుల కోసం ఆహార స్టాల్స్, ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమం ప్రతిష్టకు ఎటువంటి లోపం లేకుండా మొత్తం ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జీఎం స్పష్టంగా ఆదేశించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ జిల్లా, 11డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ తదితరులు ఉన్నారు.



## కేయూకి వెయ్యికోట్లు మంజూరు చేయాలని ఏబీవీపీ డిమాండ్







**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయానికి (కేయూ) 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (%ూదీవూ%) కేయూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం యూనివర్సిటీ రెండో గేటు వద్ద రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ ఆవిర్భావ కేంద్రం అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం 1000 కోట్లు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాకతీయ విశ్వవిద్యాలయానికి కూడా సమాన నిధులు అందించాలని డిమాండ్ చేశారు. హరికృష్ణ మాట్లాడుతూ, 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కేయూలో కనీస వసతులు లేకపోవడం విచారకరం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన వేలాది మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, వారికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొనసాగిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో ఏకైకంగా కేయూలో మాత్రమే నడుస్తున్న మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు వసతిగృహం కూడా లేకపోవడం ఉండకూడని అంశం అన్నారు. అదే సమయంలో విశ్వవిద్యాలయంలో 470 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకపోవడం, మరోవైపు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అనేక కోర్సులు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నడుస్తుండటాన్ని ఖండిస్తూ వాటిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేయూ సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హరికృష్ణ కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనివర్సిటీ ఏబీవీపీ కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు ఫణీంద్ర, ఉమేష్, మధు, రవితేజ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్): దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో – చైనా సరిహద్దు వెంబడి ఉన్న హయులియాంగ్ – చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు.

## ఫిబ్రవరి 6-7 తేదీల్లో జరగనున్న ఫిజిక్స్ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ



**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 7 తేదీల్లో నిర్వహించనున్న “అడ్వాన్స్‌డ్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్స్: క్యారక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్” అనే రెండు రోజుల జాతీయ సెమినార్‌కు సంబంధించిన పోస్టర్లను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ మల్లం నవీన్, డాక్టర్ చిర్ర రాజు, పుల్లూరి సుధాకర్ పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు. రెండు రోజుల సెమినార్‌కు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫిజిక్స్ విభాగం హెడ్ డా. జి. మంజుల, కన్వీనర్‌గా డా. ఎన్. వరలక్ష్మి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగం సీనియర్ అధ్యాపకులు ప్రో. బి. వెంకట్రామ్ రెడ్డి, ప్రో. సి.జే. శ్రీలత, డా. ఏ. రాజు, డా. ఎం. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు గురువారం వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావుపేట, కమలాపూర్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ, సిబ్బంది పనితీరు, ఓటర్ల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లపై ఎన్నికల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు అధికారులు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్‌కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్‌కుమార్, ప్రసాద్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా

**హైదరాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్‌ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్త ఘాటుగా స్పందించారు.

# దాతృత్వంతో మరోసారి మనసుల్ని గెలుచుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం**

**కేసముద్రం, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బడి తండాలో చోటుచేసుకున్న విషాద ఘటనలో భానోత్ మంగని–బాలు దంపతుల కుమారుడు, చిరుద్యోగంతో చికెన్ సెంటర్‌లో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న బానోత్ సందీప్ గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఈ కుటుంబం దహన సంస్కారాలకు కావలసిన ఖర్చుకూ సైతం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్థానిక యువకుడు దుష్యంత్ నాయక్ ఈ విషయాన్ని సమాజసేవలో ఎల్లప్పుడూ ముందుండే సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన సమ్మయ్య గౌడ్ బడితండాకు చేరుకుని సందీప్ పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పరిస్థితిని సమగ్రంగా తెలుసుకుని, దహన సంస్కారాల కోసం రూ. 4,000/- ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న విషాదం, ఆర్థిక కష్టాలను అర్థం చేసుకుని వారికి ధైర్యం చెబుతూ, "సమాజంలో పేదలు, బీదలు, ఆపన్నులు ఏ కష్టంలో ఉన్నా తెలియజేస్తే నా వంతు సహాయం తప్పకుండా చేస్తాను. వారి పట్ల అండగా నిలవడం మన బాధ్యత" అని సమ్మయ్య గౌడ్ స్పష్టం చేశారు. సమ్మయ్య గౌడ్ స్వయంగా వచ్చి సహాయం చేయడం చూసిన తండావాసులు ఆయన దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవాభావం ఉన్న నాయకులు ప్రాంతానికి ఆశీర్వాదమని అభిప్రాయపడ్డారు. పేద కుటుంబాలు, విద్యార్థులు, రోగులకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఈ ఘటనలో కూడా తమ సేవాభావాన్ని మరొకసారి చాటింది.




## జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. వెంకట గిరిరాజ్ గౌడ్



**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కొత్త విద్యాశాఖ అధికారిగా ఎల్. వెంకట గిరిరాజ్ గౌడ్ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. తరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి, కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆదేశాల మేరకు డీఈఓగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న గిరిరాజ్ గౌడ్‌కు సమగ్ర శిక్ష కార్యాలయ కోఆర్డినేటర్లు బి. మహేష్, బి. మన్మోహన్, బి. సుదర్శన్ రెడ్డి, ఎస్. సునీత, కె. రఘుచంద్రరావు, ఏ. సదానందం, ఏసీజీ ఈ. భువనేశ్వరి తో పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అలాగే ప్రధానోపాధ్యాయ సంఘం మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ ఐకానిక్ అవార్డు అందుకున్న సాయిబాను




**హైదరాబాద్, 11 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రముఖ మూవీ మేకప్ ఆర్టిస్ట్, మహిళా నాయకురాలు, సామాజిక సేవకురాలు, ఉమెన్స్ వారియర్స్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ సాయిబాను గారు ప్రతిష్టాత్మకమైన 'డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డు'ను అందుకున్నారు. నీతి ఆయోగ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్, కింగ్ కోటి లో జరిగిన కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, ఫౌండర్ కొప్పుల విజయ్ కుమార్ (నేషనల్ చైర్మన్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్) సమక్షంలో ఈ అవార్డు ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా హిప్నో డాక్టర్ పద్మ కమలాకర్, ఐపీఎస్ శ్రీనివాస్, సైదులు తదితరులు ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. సామాజిక సేవలో ముందుండి, మహిళల హక్కులు, వారి అభివృద్ధి, సమానత్వం కోసం నిరంతరం పాటుపడుతున్న సాయి బాను గారు ఈ అవార్డుతో మరొకసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. మహిళలకు ఉచితంగా బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ అందిస్తూ, స్వయం ఉపాధి దిశగా వారిని నడిపించడంలో ఆమె చేస్తున్న సేవలు విశేషం. అలాగే, కేరళ నుంచి ప్రత్యేకంగా తెప్పించే హెయిర్ ఆయిల్స్ మరియు వెయిట్ లాస్ ఆయిల్స్‌ను చాలా తక్కువ ధరలకు అందించి ప్రజలకు ఉపయోగపడుతున్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడం తన ధ్యేయమని, సమాజంలో ఎక్కడైనా మహిళపై అన్యాయం జరిగిన వెంటనే స్పందించి సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తానని సాయిబాను తెలిపారు. మానవ హక్కులపై అవగాహన కల్పించడం, మహిళలలో ధైర్యం నింపడం, రాజకీయ రంగంలో కూడా మహిళలు మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్న సందేశాన్ని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో డాక్టర్లు, లాయర్లు, పోలీస్ అధికారులు, అనేకమంది భాగస్వామ్యం అయ్యారు. తనను సత్కరించిన అన్ని గురువులు, సంస్థలు మరియు అభిమానులకు సాయిబాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏంజిఎం ఆసుపత్రిలో నిర్లక్ష్యం

**సమయానికి చికిత్స అందక వృద్ధుడి మృతి**
**బాధితుల ఆవేదన...**

**వరంగల్, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



ఏంజిఎం ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అత్యవసర పరిస్థితి లో ఆసుపత్రికి తీసుకెళ్లినా, సమయానికి చికిత్స అందించకపోవడం ఈ ఘటనకు కారణమైందని మృతుడి కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వృద్ధుడి ఆరోగ్యం అత్యంత అపాయకర స్థితిలో ఉండగా, ఈసీజీ చేయాలని కోరిన తమకు "యంత్రానికి బ్యాటరీ పని చేయడం లేదు" అంటూ ఆసుపత్రి సిబ్బంది గంటల తరబడి వేచి పెట్టారని బంధువులు తెలిపారు. రోగి పరిస్థితి విషమిస్తున్నా వైద్య చర్యలు చేపట్టకుండా ఇస్మార్ట్‌గా వ్యవహరించారని వారు తీవ్రంగా విమర్శించారు. అంతేకాక, వృద్ధుడు మృతి చెందిన రెండు గంటల తర్వాతే ఈసీజీ తీసి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. "ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకుంటే సామాన్య ప్రజలు ఎక్కడికి వెళ్తారు? ఎవరిని నమ్మాలి?" అని ప్రశ్నించిన బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితిలో తాము ఏమీ చేయలేక మూలిగిపోయామని, ఈ విషయం తమను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని మృతుడి కుమారుడు కన్నీటి పర్యంతమయ్యాడు. "ఇలాంటి సంఘటనలు మరెవరికి పునరావృతం కాకూడదు. ఏరోగికి అండగా నిలవాల్సిన ఆసుపత్రులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలానే బాధాకరం" అంటూ బాధితుడు మీడియా ఎదుట తన వేదనను వ్యక్తపరిచాడు.

## పెద్దమ్మ యాదగిరి తండ్రి మరణం పట్ల పలువురి సంతాపం



**హన్మకొండ, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హసన్ పర్తి 66వ డివిజన్ లో పెద్దమ్మ యాదగిరి తండ్రి గురువారం ఆకస్మికంగా కన్నుమూయడంతో కుటుంబంలోనే కాక స్థానికంగా కూడా తీవ్ర విషాదం నెలకొంది. సాదాసీదా జీవితం గడిపే ఆయన మనోభావాలు, నడవడిక, ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ప్రవర్తించే స్వభావం కారణంగా గ్రామంలో ప్రత్యేక గౌరవాన్ని సంపాదించారు. ఆయన మృతిచేత గ్రామస్థులు విలపించారు. మృతదేహాన్ని చివరి దర్శనార్థం ఇంటి వద్ద ఉంచగా పలువురు ప్రముఖులు వచ్చి నివాళులు అర్పించారు. వాలీబాల్ స్టేట్ కన్వీనర్ నరసింహారావులు, ప్రగతిశీల రాష్ట్ర కన్వీనర్ చేతల్లో సదానందం పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే ఎస్సై జన్ను ఆరోగ్యం, మాటేటి కుమారస్వామి, బయ్య సదానందం, ఉచిత సుధాకర్, బ్రహ్మచారి, వెల్ సోజు రాజు, చాతల్ల సదానందం తదితరులు కూడా విచారాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మరణించిన వారి సేవలను స్మరించుకుంటూ ఆయన సమాజానికి ఆదర్శప్రాయమైన పెద్దమనుషి అని పేర్కొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పార్థివ దేహానికి చివరి చూపు ఇచ్చారు. అనంతరం అంత్యక్రియలు గ్రామ శ్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు.

## సర్పంచ్ ఎన్నికల్లో తల్లిపై కూతురు ఘనవిజయం!



**జగిత్యాల, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో చోటు చేసుకుంటున్న విశేషాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లెలో తల్లి–కూతురు పోటీ హాట్‌టాపిక్‌గా మారింది. బీసీ మహిళలకు రిజర్వేషన్ వచ్చిన కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ బరిలోకి దిగగా, చివరకు కూతురు సుమలత తల్లిపై 91 ఓట్ల ఆధిక్యంతో సంచలన విజయం సాధించింది. తల్లి శివరాత్రి గంగవ్వకు బీఆర్ఎస్ మద్దతు లభించగా, కూతురు సుమలతకు అధికార కాంగ్రెస్ పార్టీ బలం చేకూర్చింది. ఇదే గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకున్న సుమలత, ఆ తర్వాత కుటుంబాల మధ్య ఏర్పడిన అంతరాల నేపథ్యంలో ఈ ఎన్నిక మరింత ఆసక్తిని రేకెత్తించింది. తిమ్మయ్యపల్లెలో ఈ తల్లి%–%కూతురు ఇద్దరూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకర్షించేందుకు శ్రమించారు. చివరి ఫలితాల్లో కూతురు సుమలత తన తల్లి గంగవ్వను ఓడించి సర్పంచ్ పదవిని కైవసం చేసుకుంది. ఈ ఫలితం గ్రామంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## మల్లంపల్లి వంతెన మరమ్మత్తు పనులతో రెండు రోజుల ట్రాఫిక్ మళ్లింపు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**




ములుగు జిల్లా పరిధిలోని జాతీయ రహదారి%–%163పై మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు పనుల కారణంగా శుక్రవారం (12.12.2025), శనివారం (13.12.2025) ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు భారీ వాహనాల ట్రాఫిక్‌ను మళ్లింపుచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులలో ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్లు వంటి వాహనాలను గూడెంపాడు, పరకాల, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మార్గం ద్వారా తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద పీఠాలు, అబట్‌మెంట్ ఎ1, ఎ2 పనులు పూర్తవగా ప్రీకాస్ట్ గ్రిడర్‌ల లాంచింగ్ దశకు చేరుకోవడంతో భారీ క్రేన్‌ల, రవాణా వాహనాలను మోహరించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ నిర్మాణ స్థలానికి గ్రిడర్‌ల రవాణా జరుగుతుండటంతో రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అవుతుందని కలెక్టర్ దివాకర తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే, వాహనదారులు సూచించిన మార్గాలను పాటించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చూడ చక్కని విధంగా సిటీ గార్డ్స్ సేవలు

**వృద్ధులు ఓటు వేయడానికి వెన్నుదండగా నిలిచారు**
**పోలీసుల సేవలపై అభినందనలు తెలిపిన ప్రజలు**
**మీకు మేము ఉన్నాము అంటున్న వరంగల్ సిటీగార్డ్స్ పోలీసులు**





**లింగాల గణపురం జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, వార్డు, సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని లింగాల ఘనపూర గ్రామ పంచాయతీ ఎలక్షన్స్‌లో కుందారం,కిష్ట గూడెం,చిటూర్,పటేల్ గూడెం,నవాబ్ పేట వాడ్డిచేల,కొత్తపల్లి,నేలపోగుల,వనపర్తి, పోలింగ్ వికలాంగుల కు వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు నడవలేని పరిస్థితి లో ఉన్నవారిని తమ ఓటును వినియోగించుకునే లాగున పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్న వరంగల్ సిటీ గార్డ్స్ పోలీసులు.అభినందనలు తెలుపుతున్న పల్లె వాసులు.


## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు. 'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు. అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సమాజ హితం కోసం యువత ముందుకు రావాలి







హైడ్రా కమిషనర్ ఏవీ రఘునాథ్

**హైద్రాబాద్, 11 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

సమాజ హితం కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఈ భావన యువతలో మరింత పెరగాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్‌లో గురువారం జరిగిన 'యువ ఆపద మిత్ర' వాలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తమను తాము మాత్రమే కాకుండా తోటి వారిని, పరిసరాల్లోని పౌరులను రక్షించగలగడం ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఎన్‌డీఎంఏ రూపొందించిన ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొనడం శుభ సూచకమని, తోటివారిని కాపాడటానికి శిక్షణ తీసుకుంటున్నందుకు వారిని అభినందించారు. పరిసరాల పట్ల అవగాహన ఉన్నవారే వర్షాలు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను, ఆస్తులను రక్షించగలరని పేర్కొన్నారు. కమ్యూనిటీ ఆధారిత తొలి ప్రతిస్పందనదారుల నెట్‌వర్క్‌ను రూపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సమస్యను అర్థం చేసుకుని వేగంగా స్పందించగలిగితే ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని, యువ ఆపద మిత్రులు యూనిఫామ్ లేని ఫైర్‌మ్యాన్, పోలీసు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌లా వ్యవహరించాలన్నారు. కెరీర్‌తో పాటు సమాజ సేవా భావం యువతలో నిత్యం రగిలేలా ఉండాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా భారీ వర్షాలు నమోదవుతున్న నేపథ్యంలో వచ్చే కాలంలో మరింత తీవ్రమయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖలతో సమన్వయంతో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు హైడ్రా కార్యకలాపాలపై సందేహాలను కమిషనర్‌కు తెలియజేశారు. చెరువుల పునరుద్ధరణ, వరద నియంత్రణ, ప్రకృతి వనరుల పరిరక్షణలో హైడ్రా తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను కబ్జాల నుండి కాపాడడంలో హైడ్రా కఠినంగా వ్యవహరిస్తుండటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగరం, హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్‌సీయూఈఎస్ డైరెక్టర్ ప్రొ. శ్రీనగేశ్, యువ ఆపద మిత్ర స్టేట్ నోడల్ ఆఫీసర్ గౌతమ్ కృష్ణ తదితరులు పాల్గొని వాలంటీర్లకు సూచనలు అందించారు.




# ఆర్టీఐ చట్ట నిర్లక్ష్యం అసలు మంచిదికాదు

సమాచార హక్కు చట్టాన్ని గొప్యంగా ఉంచితే కఠిన చర్యలకు పాత్రులవుతారు
ఆర్టీఐ చట్టం లేకపోతే ప్రజలు ప్రాణాలు తీసుకునేవాళ్ళు
సమాచార హక్కు చట్టం అధికారులపై హైకోర్టు సీరియస్
ఆర్టీఐ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఇద్దరు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు నోటీసులు

**హైద్రాబాద్, డిసెంబర్ 11 (జై భీమ్ న్యూస్)**

ప్రజల హక్కులను పరిరక్షించేందుకు నిర్మితమైన సమాచార హక్కు చట్టాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఆర్టీఐ దరఖాస్తులకు సమయానుసారంగా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతను ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేయడంతో, ప్రభుత్వ శాఖల్లో లక్షలాది వినతిపత్రాలు పెండింగ్‌లో పేరుకుపోతున్నాయి. ప్రజలకు తప్పనిసరిగా అందాల్సిన సమాచారాన్ని "అధికారుల వ్యక్తిగతం" అంటూ దాచిపెట్టే నాంచుడు ధోరణిపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆర్టీఐ సమాచారం ఇవ్వకపోవడంతో జీహెచ్‌ఎంసీకి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మాజీ కమిషనర్ కె. ఇలంబర్తి, ప్రస్తుత కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఈ కేసులో ప్రతివాదులుగా నిలిచారు. నవంబర్ 24న హైకోర్టు స్పష్టంగా సమాచారాన్ని అందించాలని ఆదేశించినప్పటికీ, అధికారులు కోర్టు ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడం తీవ్రమైన తప్పిదమని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఆర్టీఐ దరఖాస్తుదారు వడ్డం శ్యామ్ పిటిషన్‌లో తాను ఏళ్ల క్రితం దాఖలు చేసిన దరఖాస్తుకు వివరాలు ఇవ్వకపోవడమే కాకుండా, కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా అధికారులు అమలు చేయలేదని వాదించారు. ఇది తన రాజ్యాంగబద్ధమైన సమాచార హక్కును ఉల్లంఘించినట్టే అని ఆయన పేర్కొనడంతో కేసు పునర్విచారణకు తీసుకుపోయింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తి నగేశ్ భీమపాక మాట్లాడుతూ "ఐఏఎస్ అధికారుల స్థాయిలో ఉన్న వారు కోర్టు ఆదేశాలే పట్టించుకోకపోవడం అసహ్యకరమైన వ్యవహారం"లి అని వ్యాఖ్యానించారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ఎందుకు శిక్ష విధించకూడదో స్పష్టంగా వివరించాలని నోటీసుల ద్వారా ఇద్దరు అధికారులకు ఆదేశించారు. అలాగే, కోర్టు ఆదేశాలు ఎందుకు అమలుకాలేదో వివరించే కౌంటర్ అఫిడవిట్‌ను జనవరి 26లోపు తప్పనిసరిగా దాఖలు చేయాలని ఆదేశించింది. నిర్ణీత గడువును పాటించకపోతే అఫిడవిట్లను స్వీకరించబోమని, అదనంగా రూ.10,000 జరిమానా విధించే అవకాశముందని హెచ్చరించింది. సమాచార హక్కు చట్టం ప్రజలను రక్షించే బలమైన ఆయుధమని గుర్తుచేసిన హైకోర్టు అధికారులు ప్రజల హక్కులను గౌరవించే బాధ్యతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టం చేసింది. ఆర్టీఐ చట్టాన్ని అణచివేసే ధోరణిని కొనసాగిస్తే చర్యలు తప్పవని హితవు పలికింది. ఇదే సమయంలో, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఐ వ్యవస్థలో జరుగుతున్న నిర్లక్ష్యంపై ప్రజా వర్గాలు, పౌరసమాజ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# కాజీపేట ట్రాఫిక్ ఎస్సై ప్రవర్తనపై తీవ్ర విమర్శలు

ఆటో డ్రైవర్‌ను తోసిపడేసి బెదిరింపులు చేశాడని మహిళల ఆరోపణ





**హన్మకొండ, డిసెంబర్ 11 (జై భీమ్ న్యూస్)**

కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ పై అత్యుత్సాహ ధోరణి, దురుసు ప్రవర్తన, మహిళలను అవమానించే తీరుతో ఆరోపణలు వెల్లువెత్తాయి. హంటర్ రోడ్ న్యూ శాయంపేట ప్రాంతంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే ఆటో ట్రాలీలో డ్రైవర్ తన తల్లి, చిన్నమ్మతో కలిసి అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణిస్తున్న సమయంలో, డ్రైవర్‌కు బ్రెతలైజర్ పరీక్ష చేయగా 45 శాతం రావడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రక్రియలో ట్రాఫిక్ ఎస్ఐ ఆటో డ్రైవర్‌ను కిందకు తోసేసి గుంజుక రావడంతో పాయింట్ కూడా చినిగిపోయిందని డ్రైవర్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. అదే సమయంలో, అక్కడ ఉన్న మహిళలతో ట్రాఫిక్ ఎస్ఐ దురుసుగా ప్రవర్తించి, "ఏమీ చేసుకుంటారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు దిగాడని వారు తెలిపారు. తాము ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఇంట్లో పని చేస్తున్నామని చెప్పినా, "నాకు వాటితో పని లేదు" అంటూ వినకుండానే దుర్భాషలాడినట్లు మహిళలు వాపోయారు. ఈ ఘటనపై స్థానికులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో వ్యవహరించే తీరు మరింత మర్యాదపూర్వకంగా ఉండాలని వ్యాఖ్యానిస్తున్నారు. మహిళల ఆరోపణల నేపథ్యంలో పైనుండి విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# లగచర్లలో బిఆర్ఎస్ మద్దతుదారుల గెలుపు

**మహబూబ్‌నగర్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో భూమి కోసం పోరాటం చేసిన లగచర్ల బీఆర్ఎస్ కు జై కొట్టింది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన అక్కడి గిరిజనులు తమకు ఆపదగా నిలిచిన బీఆర్ఎస్‌కు జేజేలు పలికారు. దుద్యాల మండలంలోని సత్తారుకుంట తండాలో మూడవత్ పూజ, రోటిబండ తండాలో రుక్కమ్మ బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించారు. లగచర్ల, హకీంపేట గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ ఎదురీదుతుంది. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఫార్మ క్లస్టర్‌కు బీజం వేసిన దానిపై లగచర్లలో పోరాటం జరిగింది. ఇక్కడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులే గెలుపొందారు. బీఆర్ఎస్‌కు గిరిజన తండాలు జై కొట్టాయి. ఇప్పటికే రెండు చోట్ల సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందగా మరో రెండుచోట్ల విజయం వైపు దూసుకెళుతున్నారు. కొడంగల్ మండలంలోని కాజా అహ్మద్‌పల్లిలో లో సర్పంచ్ అభ్యర్థిగా (కాంగ్రెస్)పోటీ చేసిన తెలుగు లక్ష్మి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనంగా మారింది.

# హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

ఉదయ్ నాగరాజు ఎన్నికపై కెటిఆర్ అభినందనలు

**హైదరాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**




బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు-నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

# జిల్లాలో ఎన్నికల తీరును పరిశీలించిన అధికారి

**నారాయణపేట,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నారాయణపేట జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు కొనసాగింది. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి వారికి టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి మద్దూరు మండలంలోని పెదిరిపాడు, చెన్నారెడ్డి పల్లి, కొత్తపల్లి మండల కేంద్రం, కొత్తపల్లి తండా లోని పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ నమోదు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లతో ఆమె మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీశారు.

# బ్యాలెట్‌లో కనిపించని గుర్తు

వార్డు ఎన్నిక నిలిపివేత

**నాగర్‌కర్నూల్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని వెల్దండలో ఓ వార్డులో ఓటింగ్ నిలిచిపోయింది. మండలం కుప్పగండ్ల గ్రామ పంచాయతీలోని పదో వార్డులో అభ్యర్థికి గుర్తు కేటాయించ లేదు. వార్డు సభ్యుడి ఎన్నికకు ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. అయితే, ఎన్నికల సంఘం తరపున వచ్చిన బ్యాలెట్ పత్రాలల్లో యాదయ్య అనే అభ్యర్థికి కేటాయించిన గుర్తు కనిపించలేదు. దాంతో ఓటర్లంతా షాక్ అయ్యారు. ఒక అభ్యర్థికి గుర్తు కేటాయించపోవడంతో సదరు అభ్యర్థి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలింగ్‌ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# ఒక్క ఓటుతో గెలిచిన మహిళ

**ఆదిలాబాద్,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం ఒక్క ఓటతో 'ఆమె'ను గెలుపు వరించింది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని వివాదాస్పద గ్రామమైన పరందొలి గ్రామ పంచాయతీ సర్పంచిగా రాథోడ్ పుష్పలత కేవలం ఒక్క ఓటుతో ప్రత్యర్థి దీలిప్ కాటేపై గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి వెంకటస్వామి ప్రకటించారు. ఈ గ్రామ పంచాయతీలో మొత్తం 873 ఓటర్లు ఉన్నారు. ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. కాటే దీలిప్‌కు 101 ఓట్లు రాగా, పుష్పలతకు 102 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఒక్క ఓటు తేడాతో ఆమెకు విజయం దక్కింది. పంచాయతీ అభివృద్ధికి తాను కృషి చేస్తామని పుష్పలత పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ఠతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ÷÷-లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ





### ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ
### మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియం లో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

### సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

## ఇండిగో బంపర్ ఆఫర్

### ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టు(ంతిసూనీసబి)ల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(ఆఉఅం) మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ÷÷-లట్లైలో ప్రయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

## గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్

### మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు

**పల్నాడు,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లోంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.

## సర్పంచ్ ఎన్నికను బహిష్కరించిన గ్రామస్థులు

**కామారెడ్డి,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలవగా.. మధ్యాహ్నం 1 గంటల వరకు ముగిసాయి. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొనగా కామారెడ్డిలోని ఓ గ్రామంలో మాత్రం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో ఆ గ్రామంలో సర్పంచ్ ఎన్నికకు బ్రేక్ పడిన్లట్టైంది. జిల్లాలోని రామారెడ్డి మండలం చిన్న గోకుల్ తండా వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు సమాచారం ఇవ్వకుండా పెద్ద గోకుల్ తండా వాసులు సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసుకున్నారని గ్రామస్తులు నిరసనకు దిగారు. పెద్ద గోకుల్ తండా వాసిని వేలం పాట ద్వారా ఏకగ్రీవం చేసుకున్నారని చిన్న గోకుల్ తండా వాసులు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిరసనగా చిన్న గోకుల్ తండా వాసులు ఓట్లు వేయకుండా తండాల్లోనే ఉండిపోయారు. తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరి చిన్న గోకుల్ తండా వాసుల డిమాండ్ పట్ల అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

### అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ-సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ-సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ-సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ-సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ-సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ-సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

### మైక్రోసాఫ్ట్ ఛైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి

**బెంగుళూరు,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ ఛైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ ఛైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ ఛైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసులో టిడిపి నేత అరెస్ట్

**రాయచోటి,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తయారీ కేసులో టిడిపి నేత జయచంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆయన్ను బెంగళూరులో ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో తంబలపల్లి కోర్టుకు తీసుకు వస్తున్నారు. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 31 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. జయచంద్రారెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య 32కి చేరింది.

## మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

### మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య
### కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం

**అమరావతి,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృథాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్దిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

## అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

### నార్వేలో ప్రత్యక్షమై..మద్దతుదారులకు అభివాదం
### తల్లి తరఫున ఓస్లోలో అవార్డు స్వీకరించిన కూతురు

**న్యూఢిల్లీ,డిసెంబర్11(జై భీమ్ న్యూస్):**

ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినీ మచాడో అజ్ఞాతం వీడారు. దాదాపు ఏడాది పాటూ అజ్ఞాతంలో ఉన్న ఆమె తాజాగా నార్వేలో ప్రత్యక్షమయ్యారు. నార్వేలోని ఓ హోటల్ వద్ద బహిరంగంగా కనిపించారు. ఈ మేరకు తన మద్దతుదారులకు అభివాదం చేశారు. కాగా, ఈ ఏడాది నోబెల్ బహుమతి మచాడోను వరించిన విషయం తెలిసిందే. బుధవారం నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మచాడో హాజరుకాలేదు. దీంతో ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించారు. ఇక ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే మచాడో అజ్ఞాతం వీడి పబ్లిక్‌లోకి వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వెనెజువెలాలో మదురో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి మచాడో సారథ్యం వహిస్తున్నారు. ఆమె బెదిరింపులను ఎదుర్కోవడమే కాక అరెస్టు కూడా అయ్యారు. ప్రయాణ నిషేధాలను, రాజకీయ వేధింపులను ఎన్నో ఎదుర్కొన్నారు. ఇన్ని కష్టాలను తట్టుకుని కూడా ఆమె వెనెజువెలాలోనే ఉండి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకుండా నిషేధం విధించారు. తమదే నిజమైన విజయమని ప్రతిపక్షం ప్రకటించుకున్నప్పటికీ మదురో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలైన మచాడో 2013లో సహవ్యవస్థాపకురాలిగా వెంటే వెనెజువెలా పేరిట ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని జాతీయ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# బిగ్‌బాస్ వల్లే నా కెరీర్ నాశనమైంది: కరాటే కల్యాణి

తెలుగులో అత్యంత ఆదరణ పొందిన రియాలిటీ షో బిగ్‌బాస్‌పై ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి సంచలన ఆరోపణలు చేశారు. ఆ షోలో పాల్గొనడం వల్ల తనకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని, తన సినీ కెరీర్‌కు తీవ్ర ఆటంకం కలిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఆమె మాట్లాడుతూ, "నేను బిగ్‌బాస్‌లోకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగింది. అక్కడ సంపాదించిన దానికన్నా రెండింతలు నష్టపోయాను. ఆ షో అగ్రిమెంట్ కారణంగా నాకు సినిమా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. సినిమాలు లేవు, అవకాశాలు లేవు. షోకు వెళ్తే అవకాశాలు కల్పిస్తామని చెప్పారు, కానీ బయటకు వచ్చాక నన్ను ఎవరూ పట్టించుకోలేదు. ఇది నన్ను చాలా బాధపెట్టింది. బిగ్‌బాస్ షో వల్లే నేను ఇండస్ట్రీకి కూడా దూరం కావాల్సి వచ్చింది" అని తెలిపారు. కరాటే కల్యాణి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తెలుగులో ఎంతోమందికి పాప్యులారిటీ, సినిమా అవకాశాలు తెచ్చిపెట్టిన బిగ్‌బాస్ షోపై ఆమె ఇలాంటి ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, కొందరు నెటిజన్లు ఆమె వ్యాఖ్యలను విమర్శిస్తున్నారు. షో వల్ల నష్టం జరుగుతున్నప్పుడు ఎందుకు అంత ఆసక్తితో వెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు మాత్రం ఆమె చెప్పిన దాంట్లో నిజం ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# ఎదిగిన కూతురుకు ఇబ్బంది కలుగుతుందేమోనని భయపడ్డా.. నటి ప్రగతి




సరదాగా ప్రారంభించిన పవర్ లిఫ్టింగ్ ఇప్పుడు పతకాలు తెచ్చిపెట్టిందని నటి ప్రగతి అన్నారు. ప్రాక్టీస్ ప్రారంభించినప్పుడు తనపై జరిగిన ట్రోలింగ్ గురించి ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ వయసులో ఇది నీకు అవసరమా అని ఎద్దేవా చేశారని, జిమ్ చేస్తున్నప్పుడు తన వస్త్రధారణపైనా విమర్శలు కురిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, జిమ్ కు చీర కట్టుకుని కానీ చుడీదార్ వేసుకుని కానీ వెళ్లలేమనే విషయం తెలుసుకోవాలంటూ ట్రోలర్లకు సూచించారు. ఈ ట్రోలింగ్ చూసి తన కూతురికి ఏమైనా ఇబ్బంది కలుగుతుందేమోనని భయపడ్డానని ప్రగతి వివరించారు. ఈ మేరకు '3 రోజెస్' లాంఛ్ ఈవెంట్ లో ప్రగతి మాట్లాడుతూ.. ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో తాను సాధించిన పతకాలను ఇండస్ట్రీలోని మహిళా ఆర్టిస్టులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఇండస్ట్రీలో కొనసాగాడం ఎంత కష్టమో తనకు తెలుసని చెప్పారు. ట్రోలింగ్ ను పట్టించుకోకుండా ధైర్యంగా ముందుకు వెళ్లడం వల్లే ఈ పతకాలు సాధించగలిగానని చెప్పారు. మీరు మాకు ఏమిచ్చినా, ఇవ్వకపోయినా.. కొంచెం మర్యాద ఇవ్వండంటూ ట్రోలర్స్ కు ప్రగతి కౌంటర్ ఇచ్చారు. పవర్ లిఫ్టింగ్ చేస్తున్న వీడియోలు చూసి తాను ఇక సినిమాలు మానేస్తున్నానని చాలామంది భావిస్తున్నారని ప్రగతి చెప్పారు. అయితే, సినిమాలే తనకు ప్రాణమని, నటన ఎన్నటికీ మానలేనని తెలిపారు. నటించకపోతే తాను బతకలేనని, తనకు ఇంత గుర్తింపు రావడానికి కారణం సినిమానేనని చెప్పారు. తనకు తిండి పెట్టిన ఇండస్ట్రీని ఎన్నటికీ వదలబోనని ఆమె స్పష్టం చేశారు. తుదిశ్వాస వరకూ యాక్టింగ్ చేస్తూనే ఉంటానని, సెట్‌లోనే కన్నుమూయాలని కోరుకుంటానని ప్రగతి పేర్కొన్నారు.

# చాలా కాలం తరువాత సీనియర్ హీరో రీ ఎంట్రీ!

బాలకృష్ణ స్టార్ హీరోగా దూసుకుపోతున్న సమయంలోనే నందమూరి ఫ్యామిలీ నుంచి వచ్చిన మరో హీరో కల్యాణ్ చక్రవర్తి. ఎన్టీ రామారావు సోదరుడైన త్రివిక్రమరావు తనయుడే కల్యాణ్ చక్రవర్తి. కాస్త బక్క పల్చగా .. సాఫ్ట్ గా కనిపించే కల్యాణ్ చక్రవర్తి, 1980లలో హీరోగా .. కేరక్టర్ ఆర్టిస్టుగా కొన్ని సినిమాలు చేశారు. తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. ఆ జాబితాలో 'అత్తగారు స్వాగతం'.. 'అత్తగారు జిందాబాద్' .. 'ఇంటిదొంగ' .. 'తలంబ్రాలు' వంటి సినిమాలు కనిపిస్తాయి. చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'లంకేశ్వరుడు' సినిమాలో, కల్యాణ్ చక్రవర్తి ఒక కీలకమైన పాత్రను పోషించాడు. ఆ తరువాత కొన్ని వ్యక్తిగత కారణాల వలన ఆయన సినిమాలకు దూరమయ్యారు. 2003లో వచ్చిన 'కబీర్ దాస్' సినిమాలో కాసేపు మెరిశారు. అయితే ఒక పవర్ఫుల్ పాత్రతో ఆయన ఇప్పుడు 'ఛాంపియన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఒక రకంగా 36 ఏళ్ల తరువాత ఆయన రీ ఎంట్రీగా చెప్పుకోవచ్చు. రోషన్ – అనశ్వర రాజన్ జంటగా నటించిన ఈ సినిమాలో, 'రాజిరెడ్డి' అనే కీలకమైన పాత్రలో కల్యాణ్ చక్రవర్తి నటించారు. అప్పట్లో కల్యాణ్ చక్రవర్తి సినిమాలను చూసిన ప్రేక్షకులు ఇప్పటికీ ఆయనను మరిచిపోలేదు. వాళ్లంతా కూడా చాలా కాలం తరువాత ఆయనను చూసినందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ సినిమా తరువాత కల్యాణ్ చక్రవర్తి ఈ తరహా పాత్రలు కంటిన్యూ చేస్తారేమో చూడాలి.



# తెలుగు తెరపై విరిసే మరో మలయాళ బ్యూటీ !

తెలుగు తెర ఎప్పటికప్పుడు కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఉత్సాహాన్ని కనబరుస్తూ ఉంటుంది. కొత్త బ్యూటీలను ఆదరించడానికి ఇక్కడి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. ఒకప్పుడు ఇక్కడి సిల్వర్ స్క్రీన్ పై ముంబై భామల హవా కొనసాగినప్పటికీ, ఆ తరువాత కాలంలో మలయాళ భామలు తమ జోరును కొనసాగిస్తూ వచ్చారు. ఇప్పటికీ ఇక్కడ వారి దూకుడే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మరో అమ్మాయి మలయాళం నుంచి దిగిపోయింది. ఆ బ్యూటీ పేరే అనశ్వర రాజన్. అనశ్వర రాజన్ .. మలయాళంలో .. అక్కడి యూత్ లో ఇప్పుడు విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. అనశ్వరలో ఏదో తెలియని ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుంది. అందుకు సహజమైన ఆమె అభినయం కూడా తోడవడం .. సక్సెస్ లు వచ్చిపడటంతో బిజీగా మారిపోయింది. మలయాళంలో వచ్చిన 'నెరు' .. 'రేఖాచిత్రం' వంటి చిత్రాలు ఆమె నటనకి అద్దం పడతాయి. మోహన్ లాల్ వంటి గొప్ప నటుడితో ప్రశంసలు అందుకోవడం అనశ్వర ప్రతిభకు నిదర్శనం అనే చెప్పాలి. మలయాళంలో ఇప్పుడు అనశ్వరకి విపరీతమైన క్రేజ్ ఉంది. అక్కడి సినిమాలను లైన్లో పెడుతూనే, ఆమె తెలుగు .. తమిళ .. హిందీ సినిమాలు చేయడానికి ఆసక్తిని కనబరుస్తూ ఉండటం విశేషం. తెలుగులో ఆమె చేసిన 'ఛాంపియన్' సినిమా ఈ నెల 25వ తేదీన థియేటర్లకు రానుంది. శ్రీకాంత్ తనయుడు రోషన్ జోడీగా ఆమె పరిచయమవుతూ ఉండటం విశేషం. ఈ సినిమా హిట్ అయితే అనశ్వర ఇక్కడ మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంది. ఓటీటీ సినిమాల ద్వారా అనశ్వర అభిమానులుగా మారిపోయిన ఇక్కడి కుర్రాళ్లంతా ఈ సినిమా కోసమే వెయిట్ చేస్తున్నారు.